వలపుల వాన" ఆమె అలా అనేసరికి ఏదో గుర్తొచ్చినట్టు అడిగాడతను. "ఏమున్నావ్?" అడిగాడతను. నా వరువవు పాపి కొండలపై మీ వలపుల వాన... మధ్యలో గోదారి పోటెత్తి. అగాథంలో అల్లకల్లోలం సృష్టిస్తుంది... ఆమె అన్నది అర్థమయ్యేసరికి ఒక్కసారిగా లేచి కూర్చున్నాడతను. ఆశ్చర్యంతో అన్నాడు అంటే మొన్న ఇంటర్‌నెట్‌లో 'రతి' పేరుతో చాటింగ్ చేసింది నీవేనన్నమాట"! సమాధానం ఇవ్వకుండా చిరునవ్వు నవ్వి, అతడి ముఖాన్ని తన గుండెల కేసి హత్తుకుందామె. "అమ్మ దొంగపిల్లా.." అన్నాడతను. "దొంగల దగ్గరే దోచుకోగల దొంగలు మీరు..." "దోచుకోవడానికేమి ఉన్నాయో..." అప్పటికే ఆమె ఎద ఎత్తులను తన రెండు చేతులతో బంధించిన అతడితో అంది... "నా వరువవు సంపద చాలానే ఉందిగా..." అని వెంటనే మళ్లీ అంది. "వరువవు సంపద. కాం." "వరువవు సంపద కాం" చిన్నగా నవ్వాడతను. మంచం మీద వెల్లకిలా పడుకొని ఉన్న ఆమె నడుముపైభాగం నుండి ఏ ఆచ్ఛాదనా లేకుండా ఉంది. గదిలోని బ్లూ ల్యాంప్ వెలుతురులో ఆమె అందాలు అతడిని ఊరిస్తున్నాయి. కందిరీగ నడుం లాంటి ఆమె నడువు వంపులో ముద్దు పెట్టుకున్నాడతను. కితకితలు పెట్టినట్టయి కిలకిలా నవ్విందామె. రెండు చేతులతో ఆమె నడుమును రెండు చేతులతో పట్టుకుని పైకెత్తి ఆమె నాభిపై ఆ తడి నాలుకతో ప్రేమరాతలు రాశాడు. నునుపైన ఆమె పొట్టపై తలనుంచి నుదుటిమీద ముద్దిస్తూ అంది. "అగాథం లోతుల్లోంచి అందాల నిధిని కనిపెట్టి దోచుకోండి చూద్దాం" అలా అంటూ ఆమె చీరని విప్పేసి పక్కకు విసిరేసింది. రెండు చేతులతో అతడి తలని తన నాభికి కింది భాగంలో అదుముకుంది. నోటితోనే ఆమె లంగాకు ఉన్న బొందు విప్పబోయాడు తను. అది కాస్త చిక్కు ముడివడింది. ఎంతకీ రాకపోతే నిరాశపడుతూ అన్నాడు. మధ్యలో ఈ ముడొకటి ఎంతకీ రావడం లేదు".. "ట్రై చేయండి. చిక్కుముడి విప్పితే చక్కని బహుమానం మీకే... కవ్వింపుగా అన్నది ఆమె. ఆత్రంగా కాసేవు దానిని పట్టుకుని లాగాడు. అది మరింత చిక్కుపడటంతో అన్నాడు. 'వరువాల సంపద. కాం' "సైట్ ఈజ్ నాట్ ఓపెనింగ్", "పర్మిషన్ లేకుండానే పాస్‌వర్డ్ లేకుండానే సైట్‌లోకి చొచ్చుకుపోగలిగిన "హ్యాకెర్లు' మీరు. దొంగలకు దొంగ మార్గాలు పనిగట్టుకుని చెప్పాలా?!" అందామె. అలా అనడంతో ఏదో స్ఫురణకు వచ్చిన వాడిలా ఆమె పాదాల వద్దకు జరిగాడు. ఆమె అరికాళ్ల మీద ముద్దు పెట్టుకుని ఆమె లంగాను నడుము వరకు పైకి లేపి ఆబగా ఆమెను అల్లుకుపోయాడు. ఆమె పెదవులు అతడి మెడమీద కితకితలు పెట్టాయి. అతడి చేతులు ఆమె చేతులతో కుస్తీ పట్టాయి. ఆ కుస్తీలో విజయానికి గుర్తుగా ఆమె వరువవు పాపి కొండలపై అతడి ముద్దుల జెండాలు వెలిశాయి.

***

ఆ తర్వాత మరెప్పుడు చాటింగ్ జోలికి వెళ్లలేదు. తిరగనటువంటి ఆమె వరువవు సంపదను దోచుకోవడంలో బిజీ అయిపోయినాడు. తెల్లారి ఇంట్లో పనంతా అయిపోయిన తరువాత కంప్యూటర్ ముందు కూర్చుని యథాలాపంగా ఇంటర్నెట్లో తన మెయిల్ బాక్స్ చూస్తున్న లాహిరికి, కమల పేరుతో వచ్చిన మెయిల్ కనిపించింది.. 'ఏంటక్కా... కళ్లు అలా ఉబ్బిపోయాయి. రాత్రంతా నిద్రలేదా?'

అది చూసి నిండుగా నవ్వుకుంది.





# ఆఫ్రో-ఏషియాడ్‌లో అతివల జోరు



విజయం వెంట విజయం... అదే సానియా





లాంగ్ జంపర్ అంజూజార్జ్



హెప్టాథ్లన్‌లో భారత్‌కు పసిడి 'శోభ!'

హైదరాబాద్‌లో అట్టహాసంగా ముగిసిన ప్రారంభ ఆఫ్రో-ఆసియా క్రీడల్లో పురుషుల కంటే పలుదేశాల మహిళా అథ్లెట్లే చక్కటి ప్రతిభ కనబరచి ప్రత్యేకాకర్షణగా నిలిచారు.

'రెండు ఖండాలు ఒకటే స్ఫూర్తి' అన్న భావనలో జరిగిన ఈ ఆటలను క్రీడలు అనడం కంటే క్రీడోత్సవాలు అంటే సబబుగా ఉంటుంది.

పేరుకు 98 దేశాల క్రీడలే అయినా, పాల్గొన్న దేశాలు పాతికకు మించకపోవడం విశేషం.

క్రీడలు, ప్రమాణాలను పక్కనబెడితే నిర్వాహకసంఘం ('ఆగ్') ప్రారంభ-ముగింపు ఉత్సవాలపైనే ప్రధానంగా దృష్టి కేంద్రీకరించింది. బాణసంచా పేలుళ్లకు, లేజర్ షోలు, అలరించే ఆసియా, ఆఫ్రికా సాంస్కృతికకార్యక్రమాలు ప్రత్యేకాకర్షణ.

ఎనిమిది (అథ్లెటిక్స్, హాకీ, ఫుట్ బాల్, షూటింగ్, టెన్నిస్, వెయిట్ లిఫ్టింగ్, స్విమ్మింగ్, బాక్సింగ్) క్రీడల్లో రెండు ఖండాలకు చెందిన ఎనిమిది మంది అత్యుత్తమక్రీడాకారులకే ఈ పోటీలను పరిమితం చేశారు.

మహిళల టెన్నిస్‌లో హైదరాబాద్ 'వండర్ గర్ల్' సోనియా మీర్జా టీమ్, వ్యక్తిగతవిభాగాల్లో బంగారు పతకాలు సాధిస్తే, ప్రపంచ మేటిషూటర్ అంజలీవేదపాఠక్, 'ఏస్' లాంగ్ జంపర్ అంజూజార్జి, హెప్టాథ్లన్‌లో జె.జె. శోభ స్వర్ణాలు సాధించి, భారత్ పరువు దక్కించారు.


కారు ప్రమాదంలో ఒక కాలు కోల్పోయినా, గుండె నిబ్బరంతో ఈ క్రీడల స్విమ్మింగ్‌లో పాల్గొన్న దక్షిణాఫ్రికా స్విమ్మర్ నటాలే రెండు పతకాలు గెలుచుకొని, ప్రతిభకూ, విజయాలకూ అంగవైకల్యం అవరోధం కాదని చాటి చెప్పింది.

నైజీరియా, ఘనా, జింబాబ్వే, దక్షిణాఫ్రికా, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్, జపాన్, చైనా, కజకిస్తాన్, కొరియా క్రీడాకారిణులు వివిధాంశాల్లో చక్కగా రాణించి ఆఫ్రో-ఏషియాడ్‌కే వన్నె తెచ్చారు.

చొప్పరపు వెంకటకృష్ణారావు


షూటింగ్‌లో స్వర్ణం సాధించిన అంజలీవేదపాఠక్


ఒక కాలు లేకున్నా, రజత-కాంస్యపతకాలు సాధించిన దక్షిణాఫ్రికా స్విమ్మర్ నటాలే.


టెన్నిస్‌లో రెండు పతకాలు సాధించిన వెటరన్ రశ్మీ చక్రవర్తి

పది మీటర్ల ఏర్ రైఫిల్ షూటింగ్‌లో స్వర్ణం-కొరియా షూటర్ పార్క్ ఉన్ హాంగ్ కైవసం



"పుస్తకాలు కావాలని ఎవరో వచ్చారు. మీరు యింట్లో లేరని చెప్పాను. పోస్ట్‌మాన్ రెండుత్తరాలూ, ఒక పార్సెలూ యిచ్చివెళ్లాడు. మరో ముఖ్యమైన విషయం సెర్యోషా అప్పుడే సిగరెట్లు కాల్చటం ప్రారంభించాడు. నేను మందలిస్తే వింటాడా ఏమన్నానా. వాడి సంగతి కాస్త చూడండి..."

ఎవ్జెనీ పెట్రోవిచ్ కోర్టు నుండి వచ్చాడో లేదో ఆయా చెప్పటం ప్రారంభించింది.

"వేలెడంత లేడు. వాడికి సిగరెట్లా?"

"ఏడేళ్లు కూడా నిండలేదు. అప్పుడే వాడికీ మోజు తెలిసింది. దురలవాట్లు త్వరగా మాన్పించాలి. లేకపోతే తరువాత మనమే బాధ పడతాం."

"ఔను. కాని వాడికి సిగరెట్లు ఎక్కడ దొరికాయసలు?"

"మీ టేబుల్ సొరుగులో."

"అలాగా, వాణ్ణి నా దగ్గిరకు పంపించు."

ఎవ్జెనీ ఆలోచనలో పడ్డాడు. తన కొడుకు ఒక గజం పొడుగున్న సిగరెట్టు కాలుస్తూ, దట్టంగా పొగలు చిమ్ముతున్నట్టుగా వూహించుకున్నాడు. నవ్వొచ్చింది. చిన్న పిల్లలు సిగరెట్లు కాల్చకూడదు. స్కూళ్లలో తాగనివ్వరు. అందికే ఆయా అంతగా భయపడి పోయింది. ఈ విషయం తెలిసిందంటే వాణ్ణి స్కూలు నించి డిస్మిస్ చేస్తారు. పొగ పీల్చటమనేది అందరూ చేసే పనే అయినా చిన్న పిల్లలు ఆపని చేస్తున్నారంటే మాత్రం అది పెద్ద నేరం! దురలవాటును ఖండించే ముందర అదెందుకు ఆకర్షిస్తుందో, దాని స్వభావమేమిటో అర్థం చేసుకోవాలి. కాని అంత ఓపిక ఎవరికుంది?

ఈ అలవాటు కన్నా, అలవాటు మాన్పించే క్రమంలో పిల్లలకు జరిగే హాని పెద్దది. నేరం కన్నా శిక్ష ఎక్కువ ప్రమాదకరం. అణచివేత వల్ల నేరప్రవృత్తి ఎంత కంట్రోల్ అవుతుందో యిదీ అంతే.

రోజంతా ఆఫీసు రూల్సుతో కుస్తీ పట్టిన వాళ్లకు యిలా మానవ స్వభావాన్ని విశ్లేషిస్తూ కూర్చోవటంలో గొప్ప ఆనందముంటుంది.

ఎనిమిది దాటింది. మేడమీది గదిలో ఎవ్జెనీ పచారు చేస్తున్నాడు ఆడుకుని యింట్లోకి వచ్చిన సెర్యోషా 'నాన్నొచ్చారు. నాన్నొచ్చారు!' అంటో దీర్ఘం తీసి పాడాడు.

"పిల్లాడొచ్చారు. విన్పించిందా?" ఆయా.

ఎలా చెప్పాలి వాడికి? గెంతుతూ గదిలోకొచ్చాడు సెర్యోషా.

మగ పిల్లాడి డ్రెస్సు వెయ్యకపోతే వాడు అచ్చం ఆడపిల్లలా వుంటాడు. అప్పుడే విరిసిన పువ్వులా, మెరిసే కళ్లతో, ముట్టుకుంటే కందిపోతుందనిపించే మొహంతో ఎంత సుకుమారమైన కుర్రాడో!

# కథా వైద్యం




**రష్యన్‌మూలం: చెహోవ్**
**తెలుగు గొంతు: కరుణారుణ**

"గుడీవెనింగ్, పాపా." సన్నటి గొంతు.

కొడుకును ఎత్తుకుని, వొళ్లో కూచోపెట్టుకుని ముద్దులాడాడు ఎవ్జెనీ,

"ఏం కావాలి నాన్నా, ఎందుకు పిలిచావు?"

"చెబుతాను ఆగరా. నాకు నీ మీద కోపం వచ్చింది తెలుసా." కుర్రాడికి అర్థం కాక కనుబొమలు ముడిచి "ఎందుకూ?" అన్నాడు.

"నువ్వు సిగరెట్లు కాలుస్తున్నావటగా? నిజమా?"

"ఆఁ. ఒకసారి కాల్చాను."

"అబద్ధం. రెండుసార్లు చూసింది ఆయా. అంటే నువ్వు మొత్తం మూడు తప్పులు చేశావన్నమాట. ఒకటి అడగకుండా సిగరెట్లు తీసుకోవటం. రెండవది కాల్చటం మూడు: అబద్ధాలు చెప్పటం."

"కరెక్ట్ నాన్నా. రెండుసార్లు కాల్చాను. నిన్నొకసారీ, ఈవాళొకసారీ."

"మంచి పిల్లలు సిగరెట్లు కాలుస్తారా. యు ఆర్ ఎ బాడ్ బాయ్." కొడుకు నింకెలా మందలించాలో తండ్రికర్థం కాలేదు.

"ఎవరి వస్తువులు వాళ్లే వుపయోగించాలి. అడగకుండా మరొకరి వస్తువులు తీసుకుంటే వాళ్లను బాడ్ బాయ్స్ అంటారు. సిగరెట్లు నావి కదా. ఎందుకు తీసుకున్నావు? ఆయా తన వస్తువులు ఓ సొరుగులో పెట్టుకుంటుంది. మనం వాటిని తీసుకుంటామా! నీ ఆట వస్తువులూ, బొమ్మలూ నీకున్నాయి. నేను వాటిని తీసుకుంటానా?"

"తీసుకో నాన్నా, నీక్కావలసిన బొమ్మలు తీసుకో. నేనేమీ అనుకోనులే."

"కాదు నాన్నా అలా తీసుకోవటం తప్పు. కాల్చాలని పించినప్పుడు నా దగ్గిర సిగరెట్లు లేవనుకో. అడగకుండా పక్కవాళ్ల సిగరెట్లు తీసుకోవటం తప్పు కాదూ!"

ఇలా చెబుతూబోతే ఆస్తి హక్కులూ, వ్యక్తిగత అధికారాలూ, బాధ్యతలూ పిల్లాడికి తెలిసివస్తాయి. తండ్రి ఒడిలో కూర్చుని, ఈ గంభీరోపన్యాసాలు వినటం వాడికీ యిష్టమే. కళ్లు మాత్రం టేబుల్‌మీది కాగితాల్నీ, పెన్సుల్నీ, సిరాబుడ్డినీ పరిశీలిస్తున్నాయి.

"నాన్నా, జిగురు దేంతో తయారు చేస్తారు?" ఒక్కసారిగా ఎవ్జెనీ జిగురు సీసా కొడుకు చేతిలోంచి లాక్కుని "నీకు మానర్సు లేకుండా పోతున్నాయి. పొగ తాగుతావా! అదెంత చెడ్డ అలవాటో తెలుసా! నేనూ తాగుతాను గాని అది చాలా ప్రమాదకరమని నాకు తెలుసు. పొగవల్ల ఆయుష్షు తగ్గుతుంది. ఊపిరి తిత్తుల జబ్బొస్తుంది. తరువాత క్షయ యితర జబ్బులూ వస్తాయి. పొగ కాల్చకుండా వుంటే అంకుల్ ఇగ్నేటీ యింకా బతికుండేవాడు."

సెర్యోషా లాంప్ షేడ్‌తో ఆడుకుంటూ.

"అంకుల్ ఇగ్నేటీ వయొలిన్ బాగా వాయించేవాడు." అన్నాడు.

కుర్రాడు మృత్యువు గురించి ఆలోచించాడు. తల్లి కూడా చచ్చిపోయింది. మృత్యువు తల్లుల్నీ, అంకుల్స్‌నీ తీసుకుపోతుంది. వాళ్ల పిల్లల్నీ, వయలిన్లనీ మాత్రం ఈ లోకంలో వదిలి చచ్చిపోయిన వాళ్లందరూ ఆకాశంలో చుక్కల దగ్గర వుంటారట.

"వీడికెలా చెప్పాలి?" అని బుర్ర పాడు చేసుకుంటున్నాడు ఎవ్జెనీ. చేసిన తప్పూ, వద్దన్న బోధనా ఏదీ వాడి మనసుకు పట్టలేదు. పిరికి పిల్లలు వద్దనగానే అలవాటు మానేస్తారు. కాని మొండివాళ్లు జేబుల్లో, సాక్సుల్లో సిగరెట్లు దాచుకుని మరీ కాలుస్తారు. శిక్షించిన కొద్దీ వాళ్ల పట్టుదల మరీ పెరుగుతుంది. తల్లి తనచేత సిగరెట్లు మాన్పించటానికి చాక్లెట్లూ, స్వీట్లూ యిచ్చేది. భయపెట్టి, బెదిరించి పిల్లల చేత ఏదీ చేయించకూడదు.

తండ్రి దీర్ఘాలోచనలో పడినప్పుడు సెర్యోషా టేబుల్ ఎక్కి తనకోసం పెట్టిన డ్రాయింగ్ కాగితాల మీద బొమ్మలు గీస్తూ కూర్చున్నాడు.

"పొద్దున్న వంటింట్లో పనిమనిషి వేలు తెగింది. ఎంతపెద్దగా అరచిందనుకున్నావు! మేమంతా భయపడ్డాం. ఆయా నేమో పనిమనిషిని వేలు నోట్లో పెట్టుకొమ్మంది. వేలు మురికిగా ఉంది. మురికి వేలు నోట్లో పెట్టుకోవటం తప్పుగదూ!..." సెర్యోషా ఏదో చెబుతూనే ఉన్నాడు. మధ్యాహ్నం ఎవడో గారడీ వాడొచ్చాడట.

పిల్లల ఆలోచనలకు హద్దు లేదు. ఏది జ్ఞాపకం వస్తే అది ఏకరువు పెడుతూనే ఉంటారు. అదో ప్రపంచం. దాని ప్రాధాన్యతలు దానికుంటాయి. తండ్రి వూహలు కొత్తదారిలో పయనించాయి. వాడికేదైనా బోధ పరచాలనుకుంటే వాడి ఆలోచనలకు సమీపంగా వెళ్లగలగాలి. ... తల్లులైతే అరచి, గోలపెట్టి, నాలుగు తగిలించి ఈ సమస్యను క్షణంలో పరిష్కరించేవాళ్లు. వాళ్లదీ, పిల్లల్దీ ఒకటే మనస్తత్వం. క్షణంలో ఏడుస్తారు. అంతలోనే నవ్వుతారు.

జడ్జీలనూ, ప్రత్యర్థుల్నీ వాగ్దాటితో హడలగొట్టగలిగిన తాను ఓ చిన్న పిల్లాణ్ణి సిగరెట్లు మానెయ్యమని ఒప్పించలేక పోతున్నాడు.

"నాకో వాగ్దానం చెయ్యి, మళ్లీ ఎప్పుడూ సిగరెట్టు ముట్టనని చెప్పు."

సెర్యోషాకు నవ్వొచ్చింది.

"వా..గ్దానం.. వా.. గ్దా..నం" అంటూ దీర్ఘం తీసి పాడాడు.

వాగ్దానం అంటే ఏమిటో వాడికి తెలుసా అసలు! కఠినంగా, హేతుబద్ధంగా వాదించి కోర్టులో జనంనోరు మూయించగలం. అవును. అక్కడ ఎవర్నీ ప్రేమించం గద. బాధ పెట్టకుండా అథారిటీ చలాయించకుండా, ప్రేమతో ఈ పసివాణ్ణి ఎలా ఒప్పించటం.

కొడుకు వేసిన బొమ్మలు చూస్తూ కూర్చున్నాడు ఎవ్జెనీ. బొమ్మలు తమాషాగా ఉన్నాయి. ఇల్లూ, పొగగొట్టం లోంచి వస్తున్న పొగా.. ఇంటి పక్కన బాయ్‌నెట్ పట్టుకున్న ఓ సైనికుడు.

"ఇదిగో, సైనికుడెక్కడన్న యింటికన్నా పొడుగ్గా వుంటాడా? ఇల్లువాడి భుజాల దాకానే గీశావు." "లేదు నాన్నా, సైనికుడి పొడుగు తగ్గిస్తే కళ్లు సరిగా కనిపించవు."

అవును. తన లాజిక్ వేరు. వాడి లాజిక్ వేరు. ఇద్దరికీ మనుషుల్నీ, లోకాన్నీ, ఆకారాల్నీ చూసే దృష్టిలోనే తేడా వుంది. పిల్లల మనస్తత్వం పెద్దవాళ్ల కెప్పుడూ అర్థం కాదు. వాడి దృష్టిలో మనుషులు ఇళ్లకన్నా పొడుగుండటం సహజమైన విషయం.

**కోర్టులో వుపన్యాసం యివ్వకుండా సెక్షను మాత్రం క్వోట్ చేస్తే జడ్జిగారు అంగీకరిస్తారా? చరిత్ర నిండా రాజుల రాణుల కథలే. మనం జీవిత సూత్రాలన్నింటినీ జానపద గాథల్లో జోల పాటల్లో, నీతికథల్లో గ్రహిస్తాం.**

బొమ్మల మీద విసుగొచ్చి సెర్యోషా తండ్రి గడ్డంలో ఆడుకోవటం మొదలెట్టాడు.

"నాన్నా, నువ్వు గడ్డం మాసిస్తే, గేట్ కీపర్‌లా గుంటావు. నాన్నా, గేట్ కీపర్లెందు కసలు? దొంగలు రాకుండా చూడ్డానికా?"

కొడుకు వూపిరి వెచ్చగా మొహం మీద తగిలింది. పట్టులాంటి జుత్తు చెంపలమీద పరచుకుంది. ఆ చిన్నారి కళ్లలోకి తొంగిచూస్తే వాడి తల్లి కనిపించింది. .. ఈ బుల్లి తండ్రిని శిక్షించటానికి చేతులు వస్తాయా? నోటితో పరుషంగా ఒక్కమాట మాట్లాడగలనా? పిల్లల పెంపకం, విద్య అంటూ ఎన్నెన్ని శాస్త్రాలో.. వెనకటి రోజుల్లో మనుషుల ఆలోచన యింత సంక్లిష్టంగా ఉండేది కాదు. అందువల్ల వాళ్ల పరిష్కారాలు కూడా సులభంగా ఉండేవి. అవనమ్మకానికి మూలం ఆలోచన. చర్చిస్తూ కూర్చుంటే అన్నీ సందేహాలే. ఇంత ఆత్మశంకతో ఎలా బ్రతకటం?

పదైంది.

"గుడ్‌నైట్, కిస్ మి." ఎవ్జెనీ.

"నిద్ర రావటంలేదు. కథ చెప్పు నాన్నా." తనకు జోలపాటలు రావు. అందువల్ల కొడుకెప్పుడూ కథలే చెప్పమని అడుగుతాడు.

"అనగనగా ఒక రాజుగారు. ఆయనకో పెద్ద రాజ భవనం.ఆ భవనం గాజుతో కట్టారు. ఎండలో అది జిగేల్ జిగేల్ మంటూ మెరిసేది. ఆ భవనం చుట్టూ పెద్ద తోట. తోటలో ఎన్నో రకాల పళ్లచెట్లు. నారింజ, చెర్రీ, పియర్స్, ఇంకా పువ్వులచెట్లు... ట్యూలిప్స్, రోజెస్, లిలీ.. యింకా తోటలో విహరించే అనేక రకాల పక్షులు... వాటికి రంగురంగుల రెక్కలు.... అక్కడ వాటర్ ఫౌంటెన్స్ ఆకాశమంతెత్తు నీళ్లు చిమ్మేది.

రాజుగారికి ఒక్కడే కొడుకు. నీలాంటి చిన్నబ్బాయి. బుద్ధిమంతుడు. వాడికే చెడ్డ అలవాటూ లేదు. తండ్రిని విసిగించేవాడు కాదు. తండ్రి టేబుల్ మీద కాగితాలు ముట్టుకునేవాడు కాదు. కాని వాడి కొక్కటే దురలవాటుండేది పాపం. సిగరెట్లు కాల్చటం."

"కళ్లార్పకుండా సెర్యోషా సీరియస్‌గా కథ విన్నాడు. ఒక నిమిషమాగి తండ్రి కథ కొనసాగించాడు.

"సిగరెట్లు తాగితే ఏమవుతుంది? రాజకుమారుడు యిరవై ఏళ్లు దాటకుండానే క్షయతో మరణించాడు. కొడుకు పోయింతర్వాత తండ్రి మాత్రం ఆరోగ్యంగా ఉండగలడా? పుత్రశోకంతో రాజుగారు కూడా మంచాన పడ్డారు. రాజ్యం కుక్కలు చింపిన విస్తరైంది. శత్రువులు దండెత్తివచ్చి రాజును చంపి, రాజప్రాసాదాన్ని కూల్చివేసి, అక్కడి చెట్లను నరికివేసి, పక్షులను చంపి, యింకా..."

ఎవ్జెనీకి తన వూహాశక్తిని చూసి తనకే నవ్వొచ్చింది. సెర్యోషా మాత్రం దీక్షగా విన్నాడు వాడి కళ్లలో బాధ కూడా కనిపించింది.

"నాన్నా, నేనిక సిగరెట్లు ముట్టను." అంటూ తండ్రికి గుడ్‌నైట్ కిస్ యిచ్చి పడుకున్నాడు.

ఎవ్జెనీ పచార్లు చేస్తూ ఆలోచించాడు. కథ వాణ్ణి కన్విన్సు చేసిందా? మంచీ, చెడూ అనేవి యథాతథంగా చెబితే ఎవరి చెవికీ ఎక్కవా? కథ అనే శక్కర బిళ్ల అవసరమా?

కోర్టులో వుపన్యాసం యివ్వకుండా సెక్షను మాత్రం క్వోట్ చేస్తే జడ్జిగారు అంగీకరిస్తారా? చరిత్ర నిండా రాజుల రాణుల కథలే. మనం జీవిత సూత్రాలన్నింటినీ జానపద గాథల్లో జోల పాటల్లో, నీతికథల్లో గ్రహిస్తాం.

"మందులూ, జీవితసత్యాలు కూడా తియ్యగా, రుచిగా, అందంగా వుండాలి." ఎంత నాన్సెన్స్.. కాని ప్రకృతే మనలో అనేకానేక భ్రమల్ని కల్పిస్తున్నది... ■